కథానిక

- ఇంటర్వ్యూ -

శ్రీ కె. రవి కుమార్

"స్పీడ్" అన్న శేషతో ఎక్కడో ఆడుకుంటున్న వాడల్లా ఒక దూసుకెళ్ళి అందుకున్నాడు బాబు.

"ఏమిట్రా అది" అంటూ గిరిజ ఓ పడుగునవచ్చి బాబుగాడి చేతిలోంచి అమాంతం లాక్కుని అటూ యిటూ త్రిప్పి చూచింది.

"ఇదేదో అన్నయ్యకు వచ్చింది" అంటూ తనకున్న పోస్టుపారం జ్ఞానాన్ని ఉపయోగించి ఆ కాగుమీదున్న ఇంగ్లీషు ముక్కల్ని చదవడానికి ప్రయత్నిస్తుంది.

లోంచేస్తున్న ముకుందరావ్‌కి మనసాగ లేదు. ఓ నిముషంలో లోజనం ముగించాడు.

"ఏదీ యిటివ్వు" అంటూ తువ్వాలుతో చేతులు తుడుచుకుంటూ గిరిజ దగ్గరకు వచ్చాడు. గిరిజ ఆ కార్డు అందించింది.

రెండు నిముషాలు దాన్ని పరిశీలనగా చూసి తలపైకెత్తాడు. అప్పుడే వంటగది నుంచి వచ్చిన ప్రసూనాంబ తదేకంగా చూస్తుండిపోయింది. బాబు, గిరిజ ఏమిటా అన్నట్లు చూస్తున్నారు.

ఓ క్షణమాగి "ఏమిట్రా అది?" ప్రసూనాంబ అడిగింది.

"అ...ఏమీ లేదే. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజివాడు ఓయింటర్వ్యూకొస్తాడట" లోపల వస్తున్నవంతోషాన్ని పైకి కనపరచకుండా లేదిగ్గా అనేశాడు.

"ఇంటర్వ్యూనా! ఏ పూళ్ళో జీతమెంత? ఎప్పుడు చేరాలి?"

"ఉష్...వూరుకోవే హడావిడి, ఇంటర్వ్యూకి పిలిచాడంటే! అందులో పెలక్టయితే అప్పుడిస్తారు వుద్యోగం. అదైనా పెంపరరీ పోస్టే!" అంటూ తల్లివంక చూశాడు చిరుకోపాన్ని అభినయిస్తూ.

"ఎప్పుడ్రా అది?" కాస్తాగి ప్రసూనాంబ ప్రశ్నించింది.

"ఏమిటది" అనాలోచితంగా అన్నాడు ముకుందం.

"అదే...ఇంటర్వ్యూ!"

"ఓహో అదా!...రేపే.

"ఇక్కడేనా".

"కాదు తెనాల్లో."

"మరి నువ్వు తెనాలి వెళ్ళాల్సిందేగా"

"అక్కర్లేదు. వాళ్ళే మనింటి కొస్తారు" అని ఓ క్షణమాగి "ఏమిటే నీ అర్థంలేని ప్రశ్నలు. ఇంటర్వ్యూ తెనాల్లో అని ఓవేళ చెప్తాంటే నువ్వెళ్ళాల్సిందేనా అంటావేమిటి. వెళ్ళకపోతే వాళ్ళకేమైనా నిద్రపట్టి యిస్తారా వుద్యోగాలు" అన్నాడు మందలింపుగా.

రెండు నిముషాలాగి "ఏ ఆఫీసులోరా?" కురో సందేహం వెలిబుచ్చింది ప్రసూనాంబ.

"సేల్సుటాక్స్ ఆఫీసులో"

"అంటే...మన రామనాథంగారు పని చేస్తున్నారే అదేనా."

"అ(...అదే" అన్నాడు విసుక్కుంటూ.

"అలే నాకాయిత బాగాతెల్సు. మెల్లగా అడిగించేనా."

"ఏమిటే అడిగిచేది గోంగూర" సీరియస్‌గా చూశాడు.

"ప్రతి దానికీ అంతకోపమైతే ఎలారా! ఆయనదికూడా అలాటి ఆఫీసే గనుక తెనాల్లో ఆయనకు తెలిసిన వాళ్ళుండొచ్చుగా. ఓ మాట చెప్తిస్తే పోయిందేముంది చెప్పు" మెల్లగా అంది.

"అబ్బ! రామనాథంగారేమైనా మినిష్టరనుకున్నావా! ఆయన మామూలు గుమాస్తాయే! ఐనా యిది పెంపరరీవుద్యోగం. దీనికలాంటి వేమీ అక్కర్లేదు. మనలోస్టలుకుంటే యిచ్చేస్తారు. యేముంది" పెద్ద తెలిసిన వాడిలా తన స్కూల్ ఫైనల్ మూడొందలరవై మార్కుల్నీ, టైపుహయ్యర్ గ్రేడ్‌నూ గుర్తు చేసుకుంటూ నగర్చుంగా అన్నాడు.

ప్రసూనాంబ లోపలికి వెళ్ళిపోయింది. గిరిజ, బాబు కూడా మెల్లగా జారుకున్నారు.

ముకుందం సర్టిఫికేట్స్ సిద్ధం చేసుకొనే ప్రయత్నంలో ఓ పాత ఫైలు ముందేసుకున్నాడు.

ముకుందానికా వూళ్లో చాల మంది బంధువు లున్నారు. కాని త్రేయోలిలాషి మాత్రం మామయ్య వొక్కడే. మంచైనా, చెడైనా ప్రతి విషయం ఆయనకు చెప్పాల్సిందే.

ఆ సాయంత్రం తన యింటర్వ్యూ కార్డు తీసుకుని మామయ్యగారింటికి వెళ్ళాడు. మామయ్య యింట్లోనే వున్నాడు. కార్డు చూపించి సంగతంతా వివరించాడు ఆయన ఆశీర్వాదం కూడా పొందాడు, చివరగా "మామయ్యా! మీకోమాంచి కళ్ళద్దాలప్రేమ తెప్తాగా" అంటూ సంతోషంగా వచ్చేశాడు.

ఇంటికి రాగానే 'రేపటికి ఏమేం చూసుకోవాలి, అనుకుంటూ ఓసారి ఆలోచనలో పడ్డాడు. 'రేపటికి బట్టలు' అన్న అంశం మెదలగానే గబాల్న పెట్టె తెరచి చూశాడు.

"అరె పాంటేమీలేదే! ఆ గీరలపాంటు బాకలి దగ్గర పెట్టుకుని కూర్చున్నాడులా వుంది". దానేపు గొణుక్కున్నాడు. మరత చెడని బొక్కా మాత్రం ఒకటి వుంది. గుండీలు గట్టిగా సరిగా వున్నాయో లేదోనని మరతవిప్పి చూశాడు. ఇంకేముంది కొంచ మునిగింది. ఆ బొక్కా వెనుక అరంగుళం పొడుగున ఓ చిరుగు తనను వెక్కిరిస్తూ కన్పించింది.

"గిరిజా" పొలికేక పెట్టాడు

"వస్తున్నా" అంటూ తక్షణం వచ్చేసింది గిరిజ.

"చూడు. ఆ రంగయ్యగాడు ఎంత చేశాడో. ఇక వాడికి గుడ్డలు పెట్టకండి!" అంటూ ఆ షర్టును విసిరాడు గిరిజమీదకు. మౌనంగా దాన్ని కుట్టుకునేటానికి తీసుకెళ్ళింది గిరిజ.

ఇక పాంటు సంగతేంచేయాలి. రెండు నిముషాలు ఆలోచించాక మూడో నిముషంలో మెదిలింది మొన్న కుట్టించుకున్న తెల్ల పైజామానంగతి. దానికోసం యిల్లంతా వెతికాడు, చివరికది ఓమూల దొరికింది. తెల్ల తెల్లగా నల్లనల్లగా, నగంమానిన ఆ పైజామాను వుతికించక తప్పదు.

"అమ్మా!" పిలిచాడు ముకుందం.

"అమ్మలేదు. నీతమ్మగారింటికెళ్ళింది." అంటూ కుట్టడం పూర్తిచేసి దారాన్ని నోటితో తెంపింది గిరిజ.

"ఏనేమీలేదూ! నీతమ్మగారింటికి నర్సమ్మగారింటికీ వెళ్ళకపోతే చిరాగ్గా అన్నాడు.

"నీ కోసమే! నాన్నేమో రెండు రోజుల వరకు రారాయె! మరి రేపుపొద్దున నువ్ తెనాలి వెళ్ళాలిగా, అందుకని ఓ ఐదు రూపాయిలు చేబదులు తీసుకురావటానికి..."

ముకుందం మనసు చివుక్కుమంది. మరేమీ అనలేక పోయాడు. సరేంగిత జ్ఞానం వున్నట్లు ముకుందం జేబులోని పైజామాను అందుకుని వెళ్ళిపోయింది గిరిజ.

ఉదయం ఐదున్నర కళ్లా లేవాడు ముకుందం. నిజానికి తెల్లవార్లూ ఓకంటి నిద్రలోనే వున్నాడు. పట్టీపట్టని నిద్రలో నల్చీరావి కలలు, బాటినిండా తెనాలికెళ్ళు నేల్సులాక్సు అనీనులు.

లేదీలేదూనే దండెంమీద ఆరవేసిన పైజామాను తనివితీరా తడిమి చూచుకుని 'హమ్మయ్య' అనుకున్నాడు.

కాని అసలు విషయం అప్పటికిగాని తట్టలేదు. దాన్ని యిస్త్రీ చేయాలంటా. అప్పుడే ఏ లాండ్రీ కూడా తెరవరు. ఎలా? కాసేపాలోచించాక ఓ వుపాయం దొరికింది.

నీళ్ళకాగుకింద కుంపటి మండుతూంది నాలుగు నిప్పులు బయటకులాగి, ఓ అరగంట ప్రయత్నంమీద 'టెంపు ఇస్త్రీ' చేసుకున్నాడు. తన శ్రమకు చిన్నంగా చూపుడు వేలికి ఓ బొబ్బకూడా సంపాదించుకున్నాడు.

ఏడింటికల్లా అన్నీ పూర్తిచేసుకున్నాడు. హడావిడిగా తనకున్న హడావుడి చెప్పుకుని బయలుదేరాడు. కాని ఒక్కడుగు వేసేసరికి ఖడికాలు చెప్పు పుటుక్కుమంది.

తనవంకే చూస్తున్న గిరిజ నుద్దేశించి "యిప్పుడెలాగే" అన్నాడు దిక్కుమాలినంతో.

గిరిజ తటుక్కున ఏదో జ్ఞాపకం వచ్చిన దానిలా లోపలికివెళ్ళి ఓపిన్నీను తెచ్చింది. దానితో తెగిపోయిన చెప్పుకు ప్రాణం పెంచింది.

"బతికించావే. నిజంగా నీకోమాంచి చెప్పులజత కొనిపెత్తాలే" అనేసి శకునం చూసుకుని బయలుదేరాడు.

రైలు పరుగులు తీస్తూంది. ముకుందం మనసులూ తనకే ఉద్యోగం తప్పక వస్తుంది. మామయ్య అన్నట్లు యిచేస్తూ సర్వీస్ కమీషన్ పాసయితే యిందులోనే పర్మనెంట్ కావచ్చు.

నాన్న తెచ్చే నాల్గురాళ్ళపు తనవీ పరో నాలుగు కలిపితే రోజులు తేలిగ్గా దొర్లిపోతాయి. ఇక యిబ్బందే వుండదు.

ప్రయాణం పొడుగునా వుద్యోగాన్నే స్మరిస్తూ తెనాలి చేరాడు, కావల్సిన ఆఫీసు కూడా తత్పరగానే దొరికింది. కాని ఆఫీసులో ఎవరూ లేరు. టైము చాల వుంది కనుక అలా టౌనాకి పూర్వోత్తరికి వచ్చాడు.

అక్కడ తొమ్మిదున్నరకల్లా హాజరయ్యాడు. ఆఫీసు తరలాగే పరో అరడజను మంది నిరుద్యోగ సోదరులు తారల్లాడుతూ కన్పించారు ఆఫీసు వరండాలో. ఏదోవాడిగా వాళ్ళను పరిచయం చేసుకుని తన క్వాలిఫికేషన్సూకూడా చూపిందాయ, అందరూ ఓటల్ల మీద కూర్చున్నాడు దడదడలాడే గుండెల్ని చేతబట్టుకుని.

అంతలో ఓ యువకుడు తెల్లటి టకప్పో, అంబాసిడర్ బూట్లతో మెత్తగా నడుస్తూ, ప్రవేశించాడు. అతనెవరై వుంటాడా అన్న సంశయం వాళ్ళందర్నీ కాసేపు కలవర పెట్టింది. ఆఫీసులో జవాను దగ్గర్నుంచి అందరూ అతన్ని సమర్యాదగా పలుకరిస్తున్నారు. ఇంతా చేసి కాసేపు అటూ యిటూ తిరిగి అతను కూడా ముకుందం నరననే కూర్చున్నాడు. అలాటి గొప్పనిరుద్యోగిని చూడటం ముకుందానికో పెద్ద వింతనిపించింది

అరగంట గడిచింది. లోపలకు బయటకూ జవాన్లూ, గుమాస్తాలూ తిరుగుతున్నారే కాని ఒక్కరూ వీళ్ళను లోపలికి పిలవటం లేదు.

ముకుందం చూపుడువేలు పోటు పెడ్తూంది. పువయంపేసిన బొబ్బతో దాన్ని చూచుకుంటూ మధ్య మధ్య పూచుకుంటూ ఎదురు చూస్తున్నాడు పిలుపుకోసం.

అంతలో ఓ జవాను ఆఫీసరులు తీసిగా వచ్చి ఆ టిప్‌టాప్ యువకుడిని లోపలకు తీసుకెళ్ళాడు.

ఐదునిముషాలు గడిచాయి. అతను బైటకు రాలేదు. వున్నట్లుండి తన ప్రక్కనను లేచి వెళ్ళిపోవటం గమనించాడు ముకుందం.

మెల్లగా అతనితో నాలుగెడుగులువేసి "ఏమండీ! ఏమిటలా వెళ్ళిపోతున్నారు మన వంతుకూడా వచ్చేస్తుంది. కాస్త ఓపిక పట్టండి. అంతా అయ్యాక నేను కూడా వస్తాను కాఫీకి" అన్నాడు ముకుందం అతన్ని వారిస్తూ.

"నేను కాఫీకి వెళ్ళటంలేదు"

"మరి?"

"ఇంటికి"

"ఇంటర్వ్యూ కాంకుదానే..."

"పాను"

ముకుందం క్షణంసేపు ఆశ్చర్యంగా అతనినేవే చూశాడు. మళ్ళీ అతనే అందుకుని "మరి యింతవరకు ఎందుకు వచ్చారని సూటిగా అడగవచ్చు. నేనేదో చిన్న విషయాన్ని తెల్పాలనిపించి, ధైర్యంమీద యిందాకా వచ్చాను. కాని ఆ సమయం కడలిపోయింది. ఇపుడు 2 పరికి వెళ్ళినకను సి. టి. ఓ. గారి మేనల్లుడు, ఉన్న ఒక్క ఖాళీ అతనితో భర్తీ అవుతుంది. మన నంగతి వేరే చెప్పనక్కర్లేదు" అని చిన్నగా నవ్వాడు. ఆ నవ్వులో అవ్యక్తమైన నిస్పృహా రెండు క్షణాలపాటు అల్లలాడింది.

ముకుందం తేరుకుని "అతే మనందర్నీ ఎందుకు పిలిపించినట్లు? ఆ మాయ కంగా అడిగాడు.

అతనిపొరి కాస్తపెద్దగానవ్వి "మాష్టారూ మీకిదేమొదటి యింటర్వ్యూలా వుంది. మీ కెలాచెప్పలో తోచటంలేదు. మరోసారి యిలాగే మరో యింటర్వ్యూలో కలుసుకుంటాం గదా. అప్పటికి అర్థంకాకపోతే అడగండి అప్పుడేచెప్తాను." అనేసి తకతక నడుచుకుంటూ వెళ్ళిపోయాడు.

గుంటూరు జిల్లాలో ఓమూల కూర్చున్నాడు ముకుందం. అతని వూహలూ, ఆశలూ నడుమనిగాయి. నడుస్తున్న చెట్లు వంకా, పొలాలవంకా చూస్తున్నాడు. ఒక్కసారి అమ్మ, చెల్లాయి, తమ్ముడూ, వాళ్ళంతరి ఆశాపూరిత చిరునవ్వులూ, నింతైన మామయ్య రూపం అన్నీ గిర్రున తిరిగాయి.

వున్నట్లుండి బోగ్గుకణమొకటి కంట్లో పడింది. చటుక్కున కన్ను నలుపుకున్నాడు. చూపుడువేలు మరింత నొప్పి పుట్టింది. నిరుద్యోగసమస్యలా, ముకుందం కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

తలవు తట్టగానే తెరుచుకుంది. ఎదురుగా అమ్మ... "ఏరా వుద్యోగంయిచ్చేరా" అడిగిందాపె పరిపూర్ణ ఉత్సుకతతో.

ముకుందం ఏదో చెప్పబోయాడు. కాని పరుగునవచ్చి అమ్మ సరననే చిరునవ్వుతో నిల్చున్న చెల్లాయి గిరిజనూ, బావిగాడినిచూసి ఆగిపోయాడు.

ఆశతోనింపుకున్న వాళ్ళ హృదయాన్ని ఒక్కసారిగా భాజేయటానికి మనసొప్పక "వస్తుంది." అనేసి లోపలికి వెళ్ళిపోయాడు "నాకుతెలను మావాడికి ఎవరోసం యిస్తారూ! " అంటూన్న అమ్మమాటల్ని వినగానే తనమీద తనకే జాలివేసింది.

ముకుందానికి ఆరాత్రి భోజనం సహించలేదు. పెందలాడే పక్కమీదకు చేరాడు. కనీసం కట్లోనైన మరో యింటర్వ్యూకి వెళ్ళి ఓఉద్యోగం సంపాదించాలని బరువుగా కళ్ళు మూసుకున్నాడు.

ఆధునిక సమాజంలో రచయిత పాత్ర

గత సంవత్సరం డిశెంబరు మాసాంతంలో న్యూఢిల్లీలో జరిగిన అఖిల భారత అభ్యుదయ రచయితల మహాసభలో ఆధునిక సమాజంలో రచయిత పాత్రను గురించీ, అభ్యుదయ రచయిత దృక్పథం గురించి ప్రముఖ మళయాళీరచయిత శ్రీ కె. దామోదరన్ ప్రవేశపెట్టిన పత్రాన్ని వ్యాస రూపంలో ఇస్తున్నాం.

శ్రీ కె. దామోదరన్

ఆధునిక సమాజంలో రచయిత పాత్ర ఏమిటి? ఈ ప్రశ్నలో రెండు అంగాలు ఇమిడి వున్నాయి. మొదటిది: పలాయన మనే దీపిలో వేదుకపిన ఒక జీవిత భాగంగా రచయితను గురించి ఇక్కడ చర్చించడం లేదు. రెండవది: ఆధునిక సమాజంలో రచయిత పాత్ర గత కాలంలోని ఉదాహరణకు మధ్యయుగ సమాజంలోని రచయిత పాత్రకు భిన్నంగా ఉంటుంది.

భారతదేశంలో ఆధునిక సమాజం: 19 వ శతాబ్దంలో, జాతీయ విజ్ఞానం, ఉత్పత్తిలో నూతన సాంకేతిక ప్రావీణ్యాలు(టెక్నిక్‌లు) సాంప్రదాయక జీవిత విధానంపై ప్రభావం ప్రసరించసాగిన సమయంలో, ఆధునిక సమాజం తలయెత్తింది.

మధ్య యుగాలనాటి ఆచారాల నుండి, మూఢ నమ్మకాల నుండి కర్మ, మాయ, మోక్షం అనే సాంప్రదాయక విశ్వాసాలపై ఆధారపడిన కర్మవాదం నుండి మానవుడు విడిపోవడం ప్రారంభించడంతో ఆధునికత పరిణామక్రమం చెందింది. దీనితో నూతన వృత్తులు, నూతన ఆశయాలు, ప్రజల మధ్య నూతన సంబంధాలు ఆవిర్భవించ సాగాయి. ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో మార్పులతోపాటు వ్యక్తిగత ప్రవర్తనలో సామాజిక ప్రవర్తనలో మార్పులు వచ్చాయి, పరిశ్రమల అభివృద్ధి, వర్తక అభివృద్ధి కరెన్సీని ప్రామాణికం చేయడం, బ్రిటిష్ పాలకులక్రింద పరిపాలన కేంద్రీకరించడం, రవాణా తంతి తపాలా వగైరాల ద్వారా దేశాన్ని ఐక్యం చేయడం, ఇవన్నీ చాలా మార్పులు తీసుకువచ్చాయి.

గ్రామంలోని కుల సంఘాలు, సాంప్రదాయక సామాజిక సుస్థిరతను భగ్నపరచడానికి ఇవి దారితీశాయి. ఇంగ్లండు, ఇతర విదేశాల ఉదాహరణ (బిరదల్) భావాలతో ప్రజలకు పరిచయమూ సంబంధాలేర్పడటం. వార్తా పత్రికలు మాగజైనులూ నెలకొల్పడం — ఆధునిక శకం తలయెత్తడానికి దారితీసిన కొన్ని ప్రధాన అంశాలు.

మార్పు

రాజారామ మోహన్‌రాయ్, తదితరసంస్కర్తలు ప్రారంభించిన మతసామాజిక సంస్కరణోద్యమం, జాతీయతావిర్భావం, స్వాతంత్ర్యోద్యమం దానికి సిద్ధాంతంనమకూర్చింది. వ్యక్తి అతని చుట్టూవున్న పరిసరాలపట్ల హేతుబద్ధంగాను, లౌకిక దృష్టితోను ఉంచటం ఆధునిక శకంయొక్క లక్షణం

శాస్త్రీయ విజ్ఞానం, సాంకేతిక నైపుణ్యం పెరుగుదల, నూతన ఆలోచనా విధానాలు, నూతన నృజనాత్మక భావన, స్వాతంత్ర్యం వ్యక్తిత్వం: ప్రకృతిని అర్థం చేసుకొని దానిని ప్రజాసంక్షేమానికి వినియోగించేశక్తులు పెంపొందడం, ఈశకలక్షణం అందువల్ల ఆధునీకరణ అంటేకేవలం పరిసరాలలో మార్పులేకాదు. నైతికత, విలువలు, భావవ్యక్తీకరణ, ఉద్వేగాలు నైతిక మానవ ప్రకృతి-పరివర్తనకు బాటలు వేస్తున్నాయి.

20 వ శతాబ్ది ప్రథమార్ధభాగంలో భారత దేశంలోని ఆర్థిక, రాజకీయ, సాంఘిక పరిణామాలు ఈ పరివర్తనాక్రమాన్ని త్వరితం చేస్తున్నాయి.

అయితే బ్రిటిష్ ప్రభుత్వం ఆర్థికాభివృద్ధిని దెబ్బతీసి భారతీయ సంస్కృతిని, కళలనూ నిరుత్సాహ పరిచాయి. ప్రత్యేకించి రెండు ప్రపంచ సంగ్రామాల మధ్యకాలంలో ఈ పరివర్తనా క్రమాన్నివారు చిన్నాభిన్నం చేసి, ధ్వంసం చేశారు. అయినప్పటికీ స్వాతంత్ర్యం నూతన అవకాశాలను కల్పించింది, కొత్త ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికల ద్వారా ఆర్థిక ప్రగతికి బృహత్ కార్యక్రమాన్ని చేపట్టింది. అది ఆధునీకరణకు నూతన ప్రోత్సాహం కూర్చింది. అయితే ఈఆధునీకరణలో కొన్నిప్రాంతాలు వర్గాలు మాత్రమే అభివృద్ధి చెంది ముందుకు పోయాయి. మిగతా ప్రాంతాలు అరంతరదశలోనే వున్నాయి, మిగతా ప్రజానీకం మధ్యయుగపు వెనుకబాటు దశలోనే వున్నాడు, ఈ అసమానతలు ప్రాంతీయ దురభిమానాన్ని, జాతులమత వైషమ్యాలను రెచ్చగొట్టి, జాతీయ సమైక్యతకు ప్రమాదంగా పరిణమిస్తున్నాయి.

పెట్టుబడిదారీ ఉత్పాదక వ్యవస్థలో సహజసిద్ధమైన ఉద్రిక్తత, పూర్ణబలద్వారా జాతీయవిభజన కొనసాగుతున్నది. మనఆర్థిక సంపద, జాతీయ ఉత్పత్తిలో అత్యంత ఎక్కువ భాగాన్ని-చివరకు వార్తా పత్రికలు, తలన చిత్రాలు, ప్రచురణ సంస్థలలాంటి సాంస్కృతిక సాధనాలను సైతంఅ జమాయిషీ చేస్తున్న విదేశీ పెట్టుబడిదార్లతో మన గుత్త పెట్టుబడిదార్లు, హ్యూడల్ ప్రభుత్వములకుమ్ముక్కైక దేశంలో అకలి, దారిద్ర్యం, నిరుద్యోగం భద్రతరాహిత్యం ప్రబలడానికి కృషిచేస్తున్నారు.

మరొకవైపున మన జనాభాలో అత్యధిక భాగమైన కార్మిక, కర్షక మధ్యతరగతి ప్రజానీకం, మేధావివర్గం,చివరకు పెట్టుబడిదారులలోని ఒకవర్గం సైతం ఈ దమనకాండను, అభివృద్ధి నిరోధకత్వాన్ని ప్రతిఘటించి దేశాన్ని ఆర్థిక స్వాతంత్ర్యం వైపునకు ప్రగతి వైపునకు తీసుకు వెళ్ళడానికి ప్రయత్నిస్తున్నారు.

సంఘర్షణలు

సాంస్కృతిక, సైద్ధాంతిక రంగాలలో ఈ సంఘర్షణ ప్రతిబింబిస్తున్నది. సోషలిజానికి మానవతా వాదానికీ శక్తులు శిబిరమైన పాత వ్యవస్థను, కుల, మత మౌఢ్యాన్ని పునరుద్ధరించాలని కోరేవారు. ఈ అభివృద్ధి నిరోధకత్వానికి మొనగాళ్ళుగా నిలవాడు. మరొక వైపున మానవత్వం, సాంఘిక న్యాయం లాంటి మహత్తరమైన ఆశయాలను నిలబడానికి ప్రగతి కాముకశక్తులు వున్నాయి. వీరు ప్రజాస్వామ్యం సోషలిజం మత రహిత లౌకిక వాదం, శాంతికోసం నిలవాడు

మేధో పరిజ్ఞానం గల యే రచయిత ఇలా సంఘర్షణలో కిమ్మనకుండా ప్రేక్షకుడిగా మిన్నకుండగలడా? బాహిర వాస్తవికత నుండి తనకు తానై దూరంగా ఉండగలడా? స్వీయ మానసికశక్తి ప్రపంచంలోనే వుండిపోయి, పరిసరాలను చిత్రించి, కొత్త ప్రపంచాన్నుండి భావోద్వేగాన్ని పొందకుండా వుండగలడా? ఆధునిక సమాజంలోని ఉద్రిక్తతల సంఘర్షణలకు లోనుకాకుండా అతీతంగా ఉండగలడా?

మళయాళ పరిస్థితులు, పరిసరాలు నిస్సందేహంగా రచయితను ప్రభుద్ధం చేస్తాయి. అతని సృజనశక్తి మీద రసాత్మక విలువల మీద ప్రభావం కల్పిస్తాయి. దీనికి ప్రతిగా అతని రచనలు తిరిగి సమాజ పరిస్థితులపై ప్రభావం కల్పిస్తాయి, ఉత్తమ సాహిత్యం కేవలం కళావిలువగలిగింది. మాత్రమే కాదు. దానికి ఒక నిర్దిష్టమైన దృక్పథం, సామాజిక ప్రాధాన్యతవుంటుంది. పతితుల భావ, అభ్యుదయ రచయిత సోషలిజంకోసం నిలబడతాడని, స్వభావసిద్ధంగా పెట్టుబడిదారీ విధానానికి, పంన వాదానికి వ్యతిరేకి అనేది వాస్తవం, దోపిడీ, దమనకాండను అతడు అసహ్యించుకుంటాడు. ఒక కులానికి మరొక కులానికి మధ్య, ఒక మతానికి వేరొక మతానికి మధ్య, ఒక వర్గానికి మరొకవర్గానికి మధ్య ద్వేషాన్ని కల్పించే తేడాలను అతడు నిరాకరిస్తాడు. మానవ వ్యక్తిత్వాన్ని కుంచించి, స్వాతంత్ర్యాన్ని హరించే సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా అతడు కంఠం విప్పుతాడు. అయితే, అతని పాత్ర విద్యాబోధకుడి లేక ప్రచారకుడిలాంటి పాత్ర కాదు. అతడిది మానవ హృదయ స్పందనలకు, భావోద్వేగానికీ ఆకరమయిన స్థానం. అందువల్ల అతడు సామాజిక పరివర్తన కోసం ప్రజానీకం జరిపే పోరాటాలతోనే గాక, జాతి నిర్మాణాత్మక కార్యకలాపాలతో సైతం ఉత్తేజితుడౌతాడు. అంతే గాదు, గురాతీ వికాసం, తారకల మిలమిలలు, ప్రేయసి నునుసిగ్గు, అప్పుడే పుట్టిన శిశు ఆక్రందన నైతం రచయితను ఉత్తేజితం చేస్తాయి.

రచయిత సాంఘిక, రాజకీయ, ఆర్థిక దృగ్విషయాలపై ఆందోళన చెందినప్పుడు సైతం అతడు ఏదో ఉపదేశికుడుగా ప్రవర్తించడు, కళాకారుడుగానే వ్యవహరిస్తాడు "లియోటాల్‌స్టాయి ఎలాంటి పారం నేర్పదానికి ప్రయత్నించని తన రచనలో అన్నంటి కంటె ఎక్కువగా మాకు ఆశ్చర్యం గొల్పుతాడు. ఆవరణ దృశ్యాలూస్తే "ఒక విచిత్రమైన క్షణం నాకు జ్ఞాపకంవుంది" అన్న పుష్కిన్‌గేయం మనకు ఏమిటో తిస్తుంది? ఈ ప్రశ్నకు మీరు అంత సులభంగా జవాబు చెప్పలేరు. నా అభిప్రాయంలో అది వ్యక్తి భావోన్నతత్వం కలిగిస్తుంది" అని ఇల్యా ఎహ్రెన్‌బర్గ్ చెప్పారు.

సతితకు భావోన్నత్యం కల్పించడమే సాహిత్యంయొక్క పాత్ర. మనిషిని విజ్ఞాన సంపన్నుని చేయడమే కళా లక్ష్యం. కళా దృష్టి పెంపొందడం, రంగు, రీతి, భావ వైచిత్రికి రసాత్మకంగా ప్రకటంచేయగల సామర్థ్యం; కళాసృష్టికి అవసరమైనశక్తి కేవలం వ్యక్తి వ్యక్తిత్వ విలసనానికి మాత్రమే అవసరమైన పరిస్థితులు కావు. మొత్తం సామాజికాభివృద్ధికే ఇవి అవసరం, అని కేవలం సంతోషాని మాత్రమే కూర్చవు. మానవుడుగా మనిషిలో సైతగల ఒక సౌన్నత్య జీవన పద్ధతిని, సమాజంలో కాలమానవత్వ ప్రాధాన్యాన్ని బాటచేస్తాయి. గుణాలు సైతం సాహిత్యంలో వుంటాయి.

వాస్తవికత

సోషలిస్టు వాస్తవికత పేరుతో 1940 ప్రాంతంలో రచయితలలోని ఒక వర్గం అభ్యుదయ రచయితల ఉద్యమానికి చేసిన హానిని సైతం గుర్తు చేయడం ఇక్కడ అవసరం. సోషలిస్టు వాస్తవికత గురించి 1934లో సోవియట్ రచయితలసంఘ నిబంధనావళిలో నిర్వచించిన ప్రకారం, సోవియట్ విప్లవ పరిణామాలను వాస్తవికమైన, చారిత్రకంగా నిర్దుష్టమైన సత్యాలను చిత్రించాలని మాత్రమే కోరలేదు. "వాస్తవికతను కళాత్మకంగా చిత్రించడంలో వాస్తవికత, చారిత్రక నిర్దిష్టతలను, సైద్ధాంతిక పరివర్తన, సోషలిజం భావనలో కార్మికులను చైతన్యవంతం చేయడమనే లక్ష్యంతో ముడివడి వుండాలని" స్పష్టీకరించింది.

స్టాలిన్ వ్యక్తిపూజాకాలంలో ఈసిద్ధాంతం అపభ్రంశంవాలైంది, సోషలిజం భావనతో కార్మికులను చైతన్య వంతులను చేయడమంటే అర్థం అవరణలో, రచన, కళారంగాలకు సంబంధించి కమ్యూనిస్టుపార్టీ చేసే తీర్మానాలను, మారుతున్న విధానాలనూ, మక్కికి మక్కి అనుసరించడం, దేశకరతుగా వాటిని పునరుద్ఘాటించడం అనే ధోరణికి ఇది లాగింది, తత్ఫర్యవసానంగా వాస్తవికతను కళాత్మకంగాచిత్రించడంలో "వాస్తవికతనూ, చారిత్రక నిర్దిష్టతనూ" పార్టీయే నిశ్చయించింది, వాస్తవ జీవితంలో వున్న వైరుధ్యాలాన్ని చిత్రించడం బూర్జువా అవశేషంగా ఖండింపబడింది. ఈ విధంగా కళలు, సాహిత్యం రాజకీయాలకు పాచికలైనాయి. కళాత్మకమైన విలువలకు తిరోదకాలు ఇవ్వడం జరిగింది. మిడిమిడిజ్ఞానంతో కూడుకొన్న అతి సామాన్యమైన నరకనంతా అద్భుతమైన కళాఖండాలుగా నెత్తి నెత్తి దుర్భక సంప్రాప్తించింది.

ఇలాంటి ప్రమాదకరమైన కారణాలు ఇప్పటికీ మనమధ్యనుండి అదృశ్యమైనట్లు గోచరించడం లేదు.

సాహిత్యంలో విషయం ప్రధానమైన కీలకాంశమనే పాత సమ్మత ఇంకా వుంది. వస్తువూ - రీతి సమైక్య మూర్తిగా వుండాలని అంగీకరించే విషయంలో ఇంకా ఉగినలాట వుంది. ఈ తప్పుడు అవగాహన తరచుగా కళాత్మకమైన అందవందాలనూ, రసాత్మక సూత్రాలనూ నిరాకరించడానికీ, రచయిత బోధకుడి పాత్ర వహించకుండా చేయడానికీ తోవతీస్తుంది.

వాస్తవిక పాత్ర

అభ్యుదయ రచయిత సోషలిజంకోసం నిలబడతాడని, స్వభావసిద్ధంగా పెట్టుబడిదారీ విధానానికి, పంన వాదానికి వ్యతిరేకి అనేది వాస్తవం, దోపిడీ, దమనకాండను అతడు అసహ్యించుకుంటాడు. ఒక కులానికి మరొక కులానికి మధ్య, ఒక మతానికి వేరొక మతానికి మధ్య, ఒక వర్గానికి మరొకవర్గానికి మధ్య ద్వేషాన్ని కల్పించే తేడాలను అతడు నిరాకరిస్తాడు. మానవ వ్యక్తిత్వాన్ని కుంచించి, స్వాతంత్ర్యాన్ని హరించే సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా అతడు కంఠం విప్పుతాడు. అయితే, అతని పాత్ర విద్యాబోధకుడి లేక ప్రచారకుడిలాంటి పాత్ర కాదు. అతడిది మానవ హృదయ స్పందనలకు, భావోద్వేగానికీ ఆకరమయిన స్థానం. అందువల్ల అతడు సామాజిక పరివర్తన కోసం ప్రజానీకం జరిపే పోరాటాలతోనే గాక, జాతి నిర్మాణాత్మక కార్యకలాపాలతో సైతం ఉత్తేజితుడౌతాడు. అంతే గాదు, గురాతీ వికాసం, తారకల మిలమిలలు, ప్రేయసి నునుసిగ్గు, అప్పుడే పుట్టిన శిశు ఆక్రందన సైతం రచయితను ఉత్తేజితం చేస్తాయి.

రచయిత సాంఘిక, రాజకీయ, ఆర్థిక దృగ్విషయాలపై ఆందోళన చెందినప్పుడు సైతం అతడు ఏదో ఉపదేశికుడుగా ప్రవర్తించడు, కళాకారుడుగానే వ్యవహరిస్తాడు "లియోటాల్‌స్టాయి ఎలాంటి పారం నేర్పదానికి ప్రయత్నించని తన రచనలోఅన్నింటి కంటె ఎక్కువగా మాకు ఆశ్చర్యం గొల్పుతాడు. ఆవరణ దృశ్యాలూస్తే "ఒక విచిత్రమైన క్షణం నాకు జ్ఞాపకంవుంది" అన్న పుష్కిన్‌గేయం మనకు ఏమిటో తిస్తుంది? ఈ ప్రశ్నకు మీరు అంత సులభంగా జవాబు చెప్పలేరు. నా అభిప్రాయంలో అది వ్యక్తి భావోన్నత్యం కలిగిస్తుంది" అని ఇల్యా ఎహ్రెన్‌బర్గ్ చెప్పారు.

సతితకు భావోన్నత్యం కల్పించడమే సాహిత్యంయొక్క పాత్ర. మనిషిని విజ్ఞాన సంపన్నుని చేయడమే కళా లక్ష్యం. కళా దృష్టి పెంపొందడం, రంగు, రీతి, భావ వైచిత్రికి రసాత్మకంగా ప్రకటంచేయగల సామర్థ్యం; కళాసృష్టికి అవసరమైనశక్తి కేవలం వ్యక్తి వ్యక్తిత్వ విలసనానికి మాత్రమే అవసరమైన పరిస్థితులు కావు. మొత్తం సామాజికాభివృద్ధికే ఇవి అవసరం, అని కేవలం సంతోషాని మాత్రమే కూర్చవు. మానవుడుగా మనిషిలో సైతగల ఒక స